VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

సం 2834

సంపుటి 24 సంచిక 117 | విజయవాడ 2—8—74 శుక్రవారం | 4 పేజీలు 18 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రూ. 5-40	రూ. 6-00
3 నెలలకు	16-20	18-00
6 నెలలకు	32-40	36-00
సంవత్సరమునకు	64-80	70-00

ఆదివారంతో సహా దినపత్రిక 18 పైసలు

రాష్ట్రపతి ఆమోదం

కేరళ వ్యవసాయ కార్మిక సంక్షేమ బిల్లుకు

న్యూఢిల్లీ, ఆగస్టు 1

కేరళ వ్యవసాయ కార్మిక సంక్షేమ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదముద్ర లభించిందని హోం వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీరాంనివాస్‌మిర్ధా నేడు రాజ్యసభలో వెల్లడించారు.

ఇవిలోకం

"వాళ్ళని పారిశ్రామిక కార్మికులుగా గుర్తించలేదు గాబట్టి వారికి బోనస్ చెల్లించం."

"అసలు ఉద్యోగులుగా గుర్తించక పోతే జీతాలూ చెల్లించాల్సిన పని వుండదుగా!"

కాగితం ఉత్పత్తి, వినియోగంపై ప్రభుత్వ ఉత్తరువులు

రాజ్యసభలో శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 1

కాగితం ఉత్పత్తిని క్రమబద్ధం చేస్తాను. కాగితం వినియోగంపై కొన్ని నిర్బంధాలు విధిస్తాను అత్యవసర వరుకుల దుర్వినియోగాన్ని ప్రభుత్వం రెండు ఉత్తరువులను జారీ చేస్తున్నట్లు పారిశ్రామికాభివృద్ధి మంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో చెప్పారు.

శ్రీమతి లీలా దామోదరమేనన్, తదితరులు దేశంలో (వైట్ ప్రింట్) తెల్ల కాగితం కొరత ఏర్పడిందని ఫిర్యాదు చెయ్యగా పై సమాధానం చెప్పారు.

సంవత్సరానికి రెండు లక్షల టన్నుల స్థాయికి తెల్ల కాగితం ఉత్పత్తి అభివృద్ధి పరచాలని, ఒక ఉన్నత స్థాయి కమిటి ఆదేశాలమేరకు ఆ కాగితాన్ని వివిధ రాష్ట్రాలలో పుస్తక పరిశ్రమ అవసరాలకు శేరా యించాలని, యీ సంవత్సరం ఆరంభంలో కాగితం పరిశ్రమ ప్రతినిధులతో జరిపిన చర్చలలో ఒక అవగాహనకు వచ్చినట్లు సుబ్రహ్మణ్యం చెప్పారు.

తమ అవగాహనను కాగితం పరిశ్రమ కొంతవరకు గౌరవించిందనీ, అయితే, అశించిన మేరకు ఆ అభివృద్ధి జరగలేదని భయపడుతున్నట్లు ఆయన చెప్పారు. వివిధ కాగితం పరిశ్రమల ఉత్పత్తి తన కు సంతృప్తి కలిగించలేదని ఆయన అన్నారు. అందువలన కాగితం ఉత్పత్తిని క్రమబద్ధం చేస్తాను, కాగితం వాడకంపై నిర్బంధాలు విధిస్తాను అత్యవసర వరుకులదుర్వినియోగాన్ని ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు చెప్పారు.

కాంగ్రెస్ అభ్యర్థిగా జెట్టి

ఉపరాష్ట్రపతి పదవికి

న్యూఢిల్లీ, ఆగస్టు 1

ఒరిస్సా గవర్నర్ వి. వి. జెట్టి ఉపరాష్ట్రపతి పదవికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తారు.

నేడిక్కడ సమావేశమైన కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు యీ నిర్ణయం చేసింది.

సమావేశం 30 నిముషాలపాటు జరిగింది.

వచ్చే వారం కాంగ్రెసు కార్యవర్గం సమావేశమై యిటీవల జరిగిన ఎ. ఐ. సి. సి. తయారుచేసిన కొత్త పార్టీ నిబంధనావళి క్రింద ఆమోదింపబడిన నిబంధనలకు తుదిరూపం యివ్వాలని సమావేశం నిర్ణయించింది.

కమలా నెహ్రూ స్మారక తపాలా బిళ్ళ విడుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 1

శ్రీమతి కమలా నెహ్రూ స్మారక తపాలా బిళ్ళను ఉపరాష్ట్రపతి జి. యస్. పాఠక్ నేడిక్కడ విడుదలచేశారు.

ఆమె 75 వ జన్మదినోత్సవం సందర్భంగా యీ బిళ్ళను విడుదలచేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో కమ్యూనికేషన్లమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

కలకత్తాకు చైనా పింగ్‌పాంగ్ బృందం

సురేంద్రపాల్‌సింగ్ వార్త

న్యూఢిల్లీ, ఆగస్టు 1

31 వ ప్రపంచ టేబుల్ టెన్నిస్ పోటీల్లో పాల్గొనేందుకు చైనా పింగ్‌పాంగ్ బృందం వచ్చే ఫిబ్రవరిలో కలకత్తా రానున్నదన్నవార్త సంతోషం కలిగించిందని విదేశాంగశాఖ స్టేట్‌మంత్రి శ్రీ సురేంద్ర పాల్‌సింగ్ నేడు లోక్‌సభలో అన్నారు.

భారత్‌పట్ల చైనా విధానంలో మౌలికమైన మార్పేదీరాలేదని ఆయన సమర్థించుకు తెలిపారు ఏమైనప్పటికి పింగ్‌పాంగ్ బృందం రానున్నదని ఉదయం వార్త సంతోషం కలిగించిందన్నారు.

సాంస్కృతిక రంగంలో పానుహూ సందర్శించాలంటే పెకింగ్‌నుండి ఏ మన్నా సూచనలు అందాయా అని ప్రశ్నించగా "ఈ విషయంలో సానుకూలమైన యత్న మేదీలేదు" అన్నారు.

ఇటీవల చైనాలో నిర్వహించిన కొట్టిస్ స్మారక కమిటి సభ్యులు ప్రభుత్వానికి ఏదైనా నివేదిక సమర్పించారా? చైనా ప్రజల గురించి చైనా ప్రభుత్వం గురించి స్నేహసంబంధాల పునరుద్ధరణపై వారి అభిప్రాయాలేమైనా విల్లడించారా? అని శ్రీ నయర్‌గుహ ప్రశ్నించారు.

"అది అనధికార సభ్యుల గమన కొట్టిస్ స్మారక కమిటి సభ్యుల నుండి నివేదికను ప్రభుత్వం ఆశించలేదు" అని శ్రీ సింగ్ చెప్పారు. అయితే కొ॥ శే॥ కొట్టిస్‌పట్ల, దారక్ ప్రజలపట్ల చైనా ప్రజలు వెలిబుచ్చిన స్నేహ భావాలను ఆ కమిటి సభ్యులు వ్యక్తిగతంగా తెలిపారని అన్నారు అలాంటి స్నేహపూర్వక ప్రవర్తనను హర్షించదగినదనికూడా చెప్పారు.

పోతుల గున్నయ్య మృతిపట్ల శాసన సభ సంతాపం

హైదరాబాద్, ఆగస్టు 1

మాజీ శాసనసభ్యుడు పోతుల గున్నయ్య మృతిపట్ల రాష్ట్రశాసనసభ నేడు ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించింది.

ఆయన కుటుంబానికి సానుభూతిని తెలియచేసింది.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు సంతాప తీర్మానాన్ని సభలో పెట్టారు కొందరు మంత్రులతో సహా 20 మంది సభ్యులు ప్రసంగించారు.

ఉక్కు కేటాయింపుల విధానం

మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 1

ఉక్కు కేటాయింపులకు సంబంధించిన విధానాన్ని ప్రభుత్వం కొద్దివారాల్లో ప్రకటిస్తుందని ఉక్కు, గనుల మంత్రి శ్రీ కె. డి. మాలవీయ నేడు లోక్ సభలో చెప్పారు.

ఇనుము, ఉక్కు, సిమెంటు కొరతను దృష్ట్యా పెద్ద పెద్ద భవనాల నిర్మాణాలపై ఆంక్షలు పెట్టాలన్న మధురిమా యేతోమంత్రి ఏకీభవించారు.

వచ్చే కొద్ది వారాల్లో ఉక్కును ఎలా కేటాయించాలన్న విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని అన్నారు.

ప్రయోజనకారి సుబ్బి ప్రశ్నలకు మాలవీయా సమాధానం చెబుతూ కార్మికుల సహకారంవల్ల దుర్గాపూరు ఉక్కు కర్మాగారంలో ఉత్పత్తి మెరుగు అయిందని అన్నారు.

కార్మికులమరింత సామరస్యపూర్వకంగా పని చేస్తున్నారని అన్నారు.

శాసనసభ వాయిదా

హైదరాబాద్, ఆగస్టు 1

శాసనసభ నేడిక్కడ రెండు అప్రోప్రియేషన్ బిల్లులను ఆమోదించిన అనంతరం వాయిదా పడింది. తిరిగి 5 వ తేదీ (సోమవారం) 3 గంటలకు సమావేశమవుతుంది.

మణిపూర్‌లో కమ్యూనిస్టు మంత్రి ప్రమాణ స్వీకారం

ఇంఫాల్, ఆగస్టు 1

శ్రీ సైకా నాయకత్వాన ఏర్పడిన మణిపూర్ మంత్రివర్గంలో శ్రీ సేనమంద్ర సింగ్ (కమ్యూ), ఆర్. కె. శేశో చేర్పులో అయ్యారు.

రాజభవనలో గవర్నరు శ్రీ ఎల్. ఎ. సింగ్ నేడు వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు.

శ్రీ సేనమంద్ర క్యాబినెట్ మంత్రిగా, శ్రీ శేశో స్టేట్ మంత్రిగా వ్యవహరిస్తారు.

సామాన్యుని అసంతృప్తి

న్యూఢిల్లీ, జులై 31

ప్రజలు వినియోగించే వస్తువులపై కొత్త పన్నుల ప్రభావం అంతగా పడక పోయినప్పటికి ఈ బడ్జెట్టు సామాన్య మానవుడి అసంతృప్తి పరచింది.

వివిధ రకాల వస్తువులపై పన్నుల హెచ్చింపు పరిణామంగా సాధారణంగా అన్ని వస్తువుల ధరలు పెరక్క తప్పదని అందోళన పడటం జరుగుతున్నది.

ప్రజల ఇబ్బందులను తీర్చడానికి ద్రవ్యోల్బణాన్ని తొంగిందడానికి రెండో ఆర్థిక బిల్లులో నిర్దిష్టమైన చర్యలు ఏమీ లేవని అభిప్రాయపడుతున్నారు.

ఇప్పటివరకు మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా ఇబ్బందిపడి వున్నారని, ఇప్పుడు ఆర్థికమంత్రి తన ఇంటిని ఉక్కుతెట్టె కొనడానికి చేసే ప్రయత్నంలో మా ఇడ్జెట్టు తల్లక్రిందులు చేశారని ఒక ఆఫీసు గుమస్తా మీడియాకు చెప్పారు.

నూలు, దుస్తులపై పెంచిన పన్ను లపై ఒక గృహిణి వ్యాఖ్యానిస్తూ ఇవి విరాడంబరతకు మార్గం కాదని, గుప్త దరిద్రాన్ని అణచివేసేదానికి ప్రభుత్వం ఎందుకు తర్కాలు తీసుకోదు అని ప్రశ్నించింది.

చౌక రకం సిగరెట్లు క్రాకడం తన మరొక మార్గంలేదని కొంతమంది 'సిగరెట్ ప్రియుడు' ఆవేదన వెలిబుచ్చాడు.

ఇప్పటికే సిమెంటు, ఉక్కు ధరలు పెరగడంచేత భవన నిర్మాణ కార్యక్రమాలు కుంటుపడ్డాయనీ, సిమెంటు, ఉక్కుపై పెంచిన ఎక్సైజు సుంకంగా భవన నిర్మాణ కార్యక్రమాలు పూర్తిగా దెబ్బతింటాయని బిల్డింగ్ కంట్రాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు అతబిలాల్ మార్వా అందోళన వెలిబుచ్చారు.

కాంట్రాక్టు పనులు మామూలుగా వుండిపోవడం, సిమెంటు, ఉక్కుధరలు పెరిగిపోవడం జరిగి అత్యావశ్యకాన్నుండి పూర్తిగా తొలగిపోవాల్సి వస్తుందని ఆయన అన్నారు.

25 వేలమంది తోటకార్మికులసమ్మె

కొట్టాయం, ఆగస్టు 1

కొట్టాయం, ఇడిక్కి జిల్లాలోని కొండ లలో పనిచేసే 25 వేల మంది కార్మికులు నేడు సమ్మె చేశారు.

అధికధరలపట్ల అలక్ష్యం వహిస్తున్న ప్రభుత్వం

శాసనసభలో శ్రీ సన్యాసిరావు విమర్శ; కరువు పరిస్థితిపై సావధాన తీర్మానం ప్రవేశం

హైదరాబాద్, ఆగస్టు 1

కరువు పరిస్థితులను అవకాశంగా తీసుకొని వ్యాపారులు ధరలను నానా యం చేయిస్తూంటే శ్రీ వెంగళరావు ప్రభుత్వం పిడేరీ రాయిస్తూ కూర్చున్నదని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పి. సన్యాసిరావు నేడు శాసనసభలో విమర్శించారు.

రాష్ట్రంలోని కరువు పరిస్థితిపై శ్రీ సన్యాసిరావు, మరో 29 మంది ప్రతిపాదించిన సావధాన తీర్మానంపై ప్రసంగిస్తూ, పై మాట చేశారు. వర్షాభావంవల్ల మెట్టలో పంటనేసే పరిస్థితి రాలేదని, డెల్టాలో కేవలం 30 శాతం పంట మాత్రమే వస్తుందని ఆయన అన్నారు.

విశాఖపట్నం జిల్లాలో 400 గ్రామాలు మంచినీటి కొంతతో బాధపడుతున్నాయని, అక్కడకు పంపిన మూడు రిగ్గులలో రెండింటికి పక్షవాతం వచ్చిందని శ్రీ సన్యాసిరావు అన్నారు.

విశాఖజిల్లాకు నెలకు 18 వేల టన్నుల నియంత్రిత సరఫరా చేయాలని, కరువు నిధులు మంజూరుచేసి, కరువు పనులు ప్రారంభించాలని కోరారు.

శ్రీ పి సన్యాసిరావు ఒక కవి గేయాన్ని ఉటంకిస్తూ ప్రభుత్వానికి యిలా హెచ్చరిక చేశారు:

"ఆకలి మంటలు అగ్గి నిప్పుగా
కూలి రైతుల హోష తగిలెనా
కూలిపోవును రాజ్యాలైనా"

డా॥ వి. కళ్యవతి (కాం): కరువు పనులకు విశాఖ జిల్లాకు రు. 1 కోటి మంజూరు చేయాలి నెలకు 10 వేల టన్నుల నియంత్రిత సరఫరా చేయాలి. నియంత్రిత సరఫరా చెయ్యడంలో పట్టణాలు తప్ప పల్లెలు కన్నెంతక పోవటం దురదృష్టకరం.

పి గోవర్ధనరెడ్డి (కాం) నల్గొండజిల్లాను కరువుప్రాంతంగా ప్రకటించాలి. ఈనాటి వరకు వర్షాలు లేక జిల్లాలో వేసిన పైర్లు ఎండిపోతున్నాయి. కరువు సహాయ కార్యక్రమాలు వెంటనే చేపట్టాలి.

కె. కె. వి. ఎస్. రాజు (కాం): విశాఖపట్నం పరిధిలోనున్నంత నియంత్రిత కనీసం అవసరం.

కె. వి. యస్. పద్మనాభరాజు (కాం): కరువు కార్యక్రమాల క్రింద వ్యవసాయదారులకు పనులు మాత్రమే చేపట్టాలి.

కె. అప్పుడొర (కాం): గత పది సంవత్సరాలుగా విశాఖజిల్లా కరువుకు గురైంది.

గొడుగంటి వెంకటేశ్వరయ్య (ఇండి): గ్రామాలలో దాలాచోట్ల మంచినీరులేక బాధ పడుతున్నారు.

శంకరయ్య విమర్శ

డి. శంకరయ్య (కమ్యూ): ప్రకాశం జిల్లాలో చిన్న ప్రాజెక్టుల క్రింద యీ నాటి వరకు నాట్లు పడలేదు. ఇక్కడ ప్రధాన పంటయిన పత్తి, జొన్న పర్లాలు లేక పూర్తిగా ఎండిపోయాయి. అందాడీ తండాలలో నీటి కొరత, పశుగ్రాసం కొరత తీవ్రంగా ఎర్పడింది. రైతాంగంలోయాందోళనలు చెలరేగుతున్నాయి. ప్రభుత్వం తక్షణమే కూడా లెక్కచేయకుండా అధికారులు దుణాం ఎగుమతికు పూనుకుంటున్నారు. చౌక దుకాణాలద్వారా నియంత్రిత సరఫరా సక్రమంగా లేదు. వెంటనే కరువు సహాయక కార్యక్రమాలు చేపట్టాలి.

కర్నూలు యింకా శ్రీయుతులు డి. వెంకటేశం, ఎ సూర్యనారాయణరాజు, వి. నర్సింహారావు, ఆర్. డి. ఎస్. ఎస్. సూర్యనారాయణరాజు, జి. సూర్యనారాయణ, కె. ఎ. ఎస్. దుక్తా కూడా వాల్గొన్నారు.

మంత్రి జవాబు

కర్నూలు మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు జవాబిస్తూ, అనావృష్టి పరిస్థితిని రాష్ట్రంలో ఏర్పడిన పరిస్థితిని సమీక్షించడానికి ప్రతివారం జిల్లా కలెక్టర్లను ప్రత్యేక నివేదికలు పంపించాల్సిందిగా ప్రభుత్వం ఆదేశించిందని వెల్లడించారు.

రాష్ట్రంలో కరువు పరిస్థితి ఏర్పడినట్లు యిప్పుడే ఒక నిర్ణయానికి రావలసిన అవసరం లేదని ఆయన అన్నారు.

ఎక్కడ కరువు పరిస్థితి ఏర్పడినా ఆ ప్రాంతాలను అధిక సహాయం చేయటానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని మంత్రి అన్నారు.

పార్లమెంట్ ప్రశ్నోత్తరాలు

అత్యవసర వస్తువుల కమిటి సిఫార్సులు

న్యూఢిల్లీ, ఆగస్టు 1

అత్యవసర వస్తువులు, ప్రజలు వినియోగించే యితర వస్తువుల వ్యవహారాలకమిటి సిఫార్సులను ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలిస్తున్నది.

ఈ విషయం రాజ్యసభలో ప్రణాళికా స్టేట్‌మంత్రి శ్రీ మోహన్ ధారియా చెప్పారు.

ఈ కమిటి సిఫార్సులు చాలా విస్తృత ప్రాతిపదిక వ్యవహారంగలవని ఆయన మంత్రి చెప్పారు.

భెల్ లో విరుద్యోగం వుండదు

భారత హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ పునర్వ్యవస్థీకరణవల్ల ఎవరికి విరుద్యోగం ఏర్పడదని లోక్‌సభలో భారీపరిశ్రమల మంత్రి శ్రీ పాయ్ చెప్పారు

పైగా బదవ సంవత్సర ప్రణాళికలో భెల్‌లో ఉద్యోగుల సంఖ్య 45 వేల మందికి 60 వేలకు పెరుగుతుందని చెప్పారు.

అత్యవసర వ్యవసాయ పరికరాల ధర పెరుగుదల

విద్యుత్, ట్రాక్టర్లు, పంపుసెట్లు యితర అత్యవసర వ్యవసాయ పరికరాల ధర గత మూడు సంవత్సరాలలో 40 నుండి 50 శాతం వరకు పెరిగాయని రాజ్యసభలో వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి సింథే చెప్పారు.

కేరళ న్యూస్‌ప్రింటు ఫ్యాక్టరీ పని కొనసాగింపు

హిందూస్థాన్ పేపర్ కార్పొరేషన్ పరిశ్రమ కేరళ న్యూస్‌ప్రింటు ఫ్యాక్టరీ నిర్మాణ కార్యక్రమం షెడ్యూల్ ప్రకారం కొనసాగుతోందని నేడు రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో పారిశ్రామికాభివృద్ధి మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం చెప్పారు.

ఫ్యాక్టరీ స్థలసేకరణ యిదివరకే జరిగిందనీ, యంత్రాలకు సంబంధించి ప్రస్తుతం పరిశీలనలో వున్నాయని చెప్పారు.

నేపాపేపరు పరిశ్రమ విస్తరణ కార్యక్రమం దాగానే కొనసాగిస్తే బదుతోందని అన్నారు.

కొద్ది సంవత్సరాల క్రితం టోర్నంట్ పరిశోధన కేంద్రం తక్కెర తయారు చేయగా లభించే మడ్డి నుండి న్యూస్ ప్రింటు ఉత్పత్తిచేసే విధానాన్ని అభివృద్ధి చెయ్యలేదని శ్రీమతి సుశీలా ఆదిలక్ష్మి ప్రశ్నకు సమాధానం చెప్పారు.

రాష్ట్రాల చక్కెర కోటాలో కోత

తక్కెర ఎగుమతులను యెక్కువచేసే నిమిత్తం రాష్ట్రాలకు యిచ్చే తక్కెర కోటాలో కోత పెట్టాలని కేంద్ర నిర్ణయించినట్లు రాజ్యసభలో శ్రీ యస్. కుమారన్ ప్రశ్నకు సమాధానం చెప్పారు.

1974 జూన్ నుండి విడుదలచేసిన తక్కెర 1.91 లక్షల టన్నులకు, జూలై, ఆగస్టు నెలలో 1.80 లక్షల టన్నులకు తగ్గించబడిందనీ, 1974 జనవరి నుండి మే వరకు 2 లక్షల టన్నులు విడుదల చేయబడిందనీ వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ హెచ్చా చెప్పారు.

హైద్రాబాద్‌లో ప్రదర్శన

హైద్రాబాద్, ఆగస్టు 1

అటవీ దూములను, గైరాన్ దూములను పేదలకు పంచాలని డిమాండు చేస్తూ నేడిక్కడ వ్యవసాయ కార్మికులు, పేద రైతులు పెద్ద ప్రదర్శన జరిపారు.

హైద్రాబాద్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యాన యీ ప్రదర్శన జరిగింది.

ప్రదర్శకులు హిమాయత్‌నగర్‌లోని తమ కార్యాలయంనుండి పూర్తిగుంపుగా బయల్దేరి జిల్లాకలెక్టరు కార్యాలయానికి చేరుకున్నారు.

రాష్ట్ర రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు నాయకత్వాన ప్రతినిధివర్గం కలెక్టరును కలుసుకొని హైద్రాబాద్ జిల్లాలోని పేర్పల్ తాలూకాలో గల 1500 ఎకరాలకు పైగాగల గైరాన్ దూమిని పేదలకు పంచి పెట్టాలని డిమాండ్ చేస్తూ ఒక మెమొరాండం సమర్పించారు.

ప్రతినిధివర్గంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ ఎస్. ఎం రెడ్డి, జిల్లా రైతు సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ డి. వెంకటేశ్వరరావు, శ్రీ దేవరాజ్, శ్రీ దర్మారెడ్డి, శ్రీ జంగంరెడ్డి మొదలైనవారున్నారు.

తర్వాత ప్రదర్శనను పూర్తిగుంపుగా ఆంధ్రప్రదేశ్ అటవీ సంరక్షణాధికారి కార్యాలయానికి వెళ్ళి జిల్లాలో 3,500 ఎకరాలకు పైగా వున్న అటవీ భూములను పేదలకు పంచాలని కోరారు. (పి.వి)

పదవ మునిగి 13 మంది మహిళా కార్మికుల మృతి

పాట్నా, ఆగస్టు 1

పాట్నా జిల్లాలోని దోదా వద్దనున్న నాలు పడవ మునిగి కనీసం 13 మంది మహిళా కార్మికులు మరణించారు.

ఆ బోటుపై దాదాపు 100 మంది కార్మికులు ప్రయాణం చేస్తున్నారు. పురుష కార్మికులు పడవ మునిగిపోగానే రాయగుంపూ ఒడ్డు చేరారని యీ దుర్ఘటన కళ్లారా చూచిన వారు తెలిపారు.

మాగాణి భూములపై భూమిశిస్తు 50 శాతం పెంపు

శాసనసభలో బిల్లు ప్రతిపాదన

హైదరాబాద్, ఆగస్టు 1

మాగాణి భూములపై 50 శాతం భూమిశిస్తు పెంచుతూ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు శాసన సభలో బిల్లు ప్రవేశపెట్టారు.

ఈ సంవత్సరం జూలై 1 నుండి యీ బిల్లు అమలులోకి వస్తుంది.

బదవ ప్రణాళికా కాలంలో రాష్ట్రం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమయ్యే వ్యయాన్ని ఎదుర్కొనేందుకు ఆదనపు వనరులు సేకరించే కార్యక్రమంలో భాగంగా భూమిశిస్తు పెంచామని తెలిపారు.

మాగాణి భూములపై అదనపు భూమిశిస్తు మొత్తాన్ని ఆయా తాలూకాల తహశీల్దార్లే విధించి వట్టాదార్లకు నోటీసులు అందజేస్తారు. అయితే తహశీల్దారు నోటీసుపై వట్టాదారు అర్. డి. ఓకు అప్పీలు చేసుకోవచ్చు.

ఏది ఏమైనా, ఈ విషయంపై జిల్లా కలెక్టరు ఉత్తర్వు అంతిమ నిర్ణయంగా వుంటుంది.

ఈ బిల్లులో నిర్దేశించిన అదనపు భూమిశిస్తుపై వసూలయ్యే హక్కు కోర్టుల కుంపటి పరిధిలోకొస్తాయి. కోర్టు ఉత్తర్వుగాని, పరిష్కారంగాని యీ విధి అమలు అవకాశాలను పరిశీలిస్తాయి.

లేఆఫ్ నష్టపరిహారం పెంపు

ప్రభుత్వ పరిశీలన

న్యూఢిల్లీ, ఆగస్టు 1

విద్యుత్ కొరత కారణంగా వచ్చిన బెంగాల్‌లో లక్షలాది కార్మికులు ఉద్యోగాలనుండి తొలగింపబడుతున్న కారణంగా కార్మికుల లే ఆఫ్ నష్టపరిహారాన్ని 50 శాతంనుండి 60 శాతానికి పెంచే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని నేడు లోక్ సభలో తెలపబడింది.

విద్యుత్ కొరత కారణంగా గత సంవత్సరంలో వచ్చిన బెంగాల్‌లో 5,13,799 మంది కార్మికులను లే ఆఫ్ చేశారని మంత్రి తెలిపారు.

విద్యుత్ కొరత కారణంగా ఎర్పడే నష్టాలను పరిశ్రమదారులే భరించే విధంగా తగిన చట్టాన్ని తయారు చేయాలని కార్మికులను నష్టపరచడం దారుణమని మార్క్సిస్టుసభ్యుడు శ్రీ సోమనాథ్ చటర్జీ ప్రసంగిస్తూ అన్నారు.

ఎర్పడు బెంగాల్ ప్రభుత్వం యాజమానులకు పారిశ్రామిక రిజిస్ట్రేషన్ చట్టాలను పరిరక్షించే విషయంపై కేంద్రం యోచిస్తున్నదని మంత్రి తెలిపారు.

సహకార బ్యాంకుల రుణాలుపొందే సన్నకారు రైతులు స్టాంపుడ్యూటీ చెల్లించనవసరం లేదు

శాసనసభలో శ్రీ వంకా ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాదు, ఆగస్టు 1

సహకార సంఘాలు, భూమి తనఖా బ్యాంకులనుండి రుణాలు తీసుకునేవారిలో 5 ఎకరాలు మాగాణి, 10 ఎకరాలు మెట్ట భూమి కలిగివున్న రైతులు స్టాంపుడ్యూటీ చెల్లించనవసరములేదని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు శాసనసభలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ వంకా సత్యనారాయణ ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

జులై 6 వ తేదీ జారీ చేసిన జి. వో. ప్రకారం 3 ఎకరాలు మాగాణి, 3 ఎకరాల మెట్టభూమి అంతకు లోపు వున్న రైతులకు రు. 2,500 లకు మించకుండా రుణం తీసుకుంటే స్టాంపు డ్యూటీ చెల్లించనవసరము లేదు.

శ్రీయుతులు యం. నాగిరెడ్డి, రజని, పి. శ్రీకృష్ణ, యం. ఓంకార్ ప్రశ్నకు అంతకుముందు మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు జవాబు చెబుతూ స్టాంపుడ్యూటీ విధించడం గూర్చి ప్రభుత్వానికి కొన్ని సలహాలు అందాయని, మినహాయింపు పెంచే విషయం ప్రభుత్వం పరిశీలిస్తుందని చెప్పారు.

శ్రీ వంకా సత్యనారాయణ జోక్యం చేసుకొని ముఖ్యమంత్రిగారు తమకు రైతుల పట్ల ఎంతో సానుభూతి వుందని చెబుతూ టాడుగాని, ఆదరణ అందుకు భిన్నంగా వుందని విమర్శించారు. ముఖ్యమంత్రికి విజంగా సానుభూతివుంటే యీ మినహాయింపు పెంచాలని కోరారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు జోక్యం చేసుకొని యీ విషయమై నిర్ణయం తీసుకున్నామని, సమయం వచ్చినప్పుడు చెబుదామని అనుకున్నామన్నారు. అయితే శ్రీ వంకా 'సానుభూతి' విషయం ఎప్పుడైనా కాబట్టి యీ మినహాయింపును 5 ఎకరాలు మాగాణి, 10 ఎకరాల మెట్ట వరకు వర్తింపచేస్తామన్నారు.

పరారయిన సూపర్ బజార్ మేనేజర్ జాడ తెలియని స్థితి

హైదరాబాదు, ఆగస్టు 1

రామతుంద్రపురం సూపర్‌బజార్ ప్రాంతి నుండి రు. 36 వేలతో పరారయిన మేనేజర్ రామ్మోహనరావు జాడ యిటికీ తెలియరాలేదని సహకారమంత్రి శ్రీ జి. తిప్పారావు నేడు శాసనసభలో చెప్పారు.

శ్రీనివాసులురెడ్డి ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. ఎవరి విషయమై పోలీసులకు ఫిర్యాదుచేసారనీ, ఫిర్యాదు రాష్ట్ర రిజిస్ట్రారు దగ్గర ఉన్నట్టు తమకు తెలియదనీ మంత్రి అన్నారు. అందుకని కలకత్తా పోలీసు సాయం అడిగినట్లు తెలిపారు

సంగారెడ్డి మేజిస్ట్రేటుకోర్టువద్ద పోలీసులు రాష్ట్రపీటు దాఖలు చేశారు. పోలీసు మొత్తం రాబట్టేందుకై హైదరాబాదులోని సహకార సంఘం డిప్యూటీ రిజిస్ట్రారువద్ద మర్యాదపూర్వకంగా సూచన జరగడంకూడా దాఖలు చేసి ఉంది. నిందితుడు లేనందున రెండు కేసులూ పెండింగ్‌లో ఉన్నాయి.

సెతల్వాడ్ మృతి

బొంబాయి, ఆగస్టు 1

భారత మాజీ అటార్నీ జనరల్ శ్రీ ఎం. సి. సెతల్వాడ్ నేటి మధ్యాహ్నం యిక్కడ గుండెపోటుతో మరణించారు.

విశాలాంధ్ర

1974 ఆగస్టు 2 శుక్రవారం

సప్లిమెంటరీ బడ్జెట్

ద్రవ్యోల్బణ విరోధానికంటూ ఉద్దేశింపబడినట్లుగా చెప్పబడే సప్లిమెంటరీబడ్జెట్ ద్రవ్యోల్బణాన్ని, ధరల పెరుగుదల పరికట్టడానికి తోడ్పడదు. అంతేకాదు ఉత్పత్తి కవసరమైన నిధి రకాల ముడి సరుకులపై విధింపబడిన అదనపు సుంకాల మూలంగా ఆ ఉత్పత్తుల ధరలు పెరిగినందువల్ల భారంకూడా తిరిగి ప్రజలపైనే పడుతుంది. ఆర్థికమంత్రి స్వయంగా అంగీకరించినట్లు గత ఫిబ్రవరిలో ప్రతిపాదించిన బడ్జెట్ అంచనా వేసినట్లు లోటు రు. 126 కోట్లకు పరిమితం కాక పెరిగే అవకాశముంది. యీ మొత్తం బడ్జెట్‌లోటు భర్తీ చేసేందుకు సుంకాల రూపంలో అదనపు వనర్ల సమీకరణకై ప్రభుత్వానికి అలవాటైన సాధారణ చర్యగానే యీ సప్లిమెంటరీ బడ్జెట్ వుంది. మన ఆర్థిక వ్యవస్థ నేడెదుర్కొంటున్న తీవ్ర సంక్షోభ పరిష్కారానికవసరమైన చర్యలు కాని, కనీసం ఆ దిశలో ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు సూచనలు కాని పూర్తిగా లోపించినట్టిది యీ తాజా బడ్జెట్.

ద్రవ్యోల్బణాన్ని అరికట్టాలంటే ముందుగా తీసుకోవలసిన చర్య గుప్తధనాన్ని వెలికి తీయడం. ఏవరికీ అంతుచిక్కకుండా ఆర్థిక వ్యవస్థను తలక్రిందులుచేసే ప్రమాదకర స్థాయికి చేరిపోటీ ఆర్థిక వ్యవస్థగా చలామణీ అవుతున్న గుప్తధనం విషయమై తీవ్రమైన మౌలిక చర్యలు తీసుకోనంతవరకు ద్రవ్యోల్బణాన్ని కాని, ధరల పెరుగుదలను కాని అదుపులో వుంచడం అసాధ్యం. ఈ వాస్తవాన్ని వాంఛూ కమిటీతోపాటు అనేక మంది ఆర్థికవేత్తలు విస్పష్టంగా చెప్పడం, అందుకు కొన్ని సిఫారసులు చేయడం జరిగింది. ధరలను, ద్రవ్య చలామణీ, ఒక్క మాటలో మొత్తం ఆర్థిక వ్యవస్థను శాసిస్తున్న ఈ గుప్తధనం పెనుభూతాన్ని అంతం చేయనంతవరకు పైపైన ఎన్ని చర్యలు తీసుకొన్నా అసలు సమస్య సమస్యగానే వుండిపోతుంది. ఇది కేవలం పన్నులు, సుంకాల ద్వారా మాత్రమే పరిష్కరించగలిగిన సమస్య కాదు.

ప్రతి బడ్జెట్‌లోను అదనపు సుంకాలు, పన్నులు విధించడం, ప్రతిసారీ ద్రవ్యోల్బణం మరింత అధికం కావడం తప్పతగ్గు ముఖం పట్టడం లేదని మన అనుభవమే చెబుతోంది. పైగా ఈ సుంకాలతో యిప్పుడేకాదు ఎప్పుడైనా పరోక్ష స్వభావం కలిగినవే అధికం కావడంవల్ల ఆ భారం వారి వారి స్థితిగతులతో నిమిత్తం లేకుండా చివరికి అందరిపైనా పడుతుంది; ధరల పెరుగుదలకు దారితీస్తుంది. గతంలో జరిగిందదే; ఇకముందు జరిగేదీ అదే.

అనుభవంనుండి గుణపాఠాలు తీసుకోడం ప్రభుత్వానికి ఎప్పుడూ అలవాటు లేదు. గోధుమ టోకువ్యాపారం స్వాధీనానికి స్వస్తి చెప్పినప్పుడు పంట పుష్కలంగా పండిందనీ, సేకరణధర పెంచితేచాలు విత్తులు కావలసినంత ఏర్పాటుచేసుకోవచ్చని ప్రభుత్వం చెబుతూవచ్చింది. కాగా అలా జరగలేదని, అందుకు కారణం ఉత్పత్తిదార్లలో విత్తులు ఆకట్టుకొనే ధోరణి బలపడటమేనని శ్రీ చావన్ యిప్పుడు వాపోతున్నారు. ప్రభుత్వంఅతిగొప్పగా ప్రకటించిన "ఈకొత్త గోధుమవిధానం" అసలు అమలు జరిగేదికాదని విమర్శలు చేసిన వారిపట్ల ఆగ్రహించినవారు యిప్పటికైనా వాస్తవాన్ని గుర్తించారా. అలాగే ఒకవైపు ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల అరికట్టాలని ఉద్బోధలు చేసూనే మరోవైపు ఒకోటొకటిగా వస్తువుల ధరలను ప్రభుత్వమే పెంచివేసింది. ఈ అస్వస్థ దినాలాకోరు ధోరణి యిప్పుడు సప్లిమెంటరీ బడ్జెట్‌లోనూ వ్యక్తమవుతోంది.

వ్యవసాయ రంగము - కొత్త పన్నులు

వ్యవసాయ రంగంపై పన్నులభారం వ్యవసాయేతర రంగంతో పోల్చుకుంటే తక్కువగా వున్నదని. నూతన సాంకేతికవిద్యతో వ్యవసాయోత్పత్తులలో అధికోత్పత్తి జరుగుతున్నదని, వ్యవసాయదారులకు అధికాదాయం వస్తున్నదని కొంతకాలంగా అర్థిక శాస్త్రవిదులు, పారిశ్రామిక వర్గాలు, పత్రికలు వాదిస్తున్నాయి.

ఈ వాదనను బలవర్చుకోడానికి రాష్ట్రాల పన్నుల ఆదాయంలో, భూమిశిస్తు కాకుండా క్రమంగా ఏలాంటగ్గు లేకుండా పన్నులన్నదీ అహారధాన్యాల రూపేణ పెరుగుదలతో పారిశ్రామిక వదార్థాల సూచీ సంఖ్యకు, వ్యవసాయ సరకుల సూచీ సంఖ్యకుమధ్య వున్న పాడిక్షేత్ర దామాషా, వ్యవసాయ రంగానికి అనుకూలంగా మారిందని వీరు పేర్కొంటున్నారు.

ఈ మధ్య వ్యవసాయ పంటల ధరలు కొంతవరకు వ్యవసాయదారులకు అనుకూలంగా వున్నాయనుటలో సందేహం లేదు. వ్యవసాయ పంటల ఉత్పత్తిలో వచ్చిన సాంకేతికవిద్యతోనూ, ముఖ్యంగా ప్రభుత్వాలు యిచ్చిన సహాయంతోనూ, రసిక రైతు, భూస్వామ్య వర్గాల ఆదాయాలు పెరిగాయి. ఈ వర్గాలు లాభపడ్డ మాట నిజమే.

లాభపడిన వర్గాలేవి?

అయితే ఈ లాభం పేద, మధ్య తరగతి రైతాంగానికి దక్కలేదు. వ్యవసాయ రంగంలో వచ్చిన నూతన సాంకేతికవిద్యవల్ల ఏవిధమైన ఉపయోగించుకోలేక పోవడం వల్లనేమి, వీరు పండించిన పంటలకు పరస్పర సరకాత, మధ్య దళారులు మార్కెటును శాసిస్తున్నందువల్ల నేమి, వ్యవసాయానికి అవసరమైన సరవతి దక్కకపోవడం లేక పోవడంవల్లనేమి, ప్రభుత్వ విధానాలు ప్రధానంగా ఈ వర్గాలకు అనుకూలంగా లేకపోవడంవల్లనేమి పేద, మధ్య తరగతి రైతాంగము తరిగి ఋణభారంలో మునిగిపోతున్నారు. ఈ విషయాన్ని అనేక పరిశీలనలు కూడ దృఢపరిచాయి

అందువల్ల వ్యవసాయరంగంపై పన్నులు ఎక్కువ చేయాలన్నప్పుడు ఈ మధ్య కాలంలో ఏ వర్గాలు లాభపడ్డాయో ఎవరి ఆదాయాలు పెరిగాయో ఆ వర్గాలపై పన్నుభారం పెంచడం సరియైనదే. కాని ఆ విధంగాగాక వ్యవసాయ రంగంపై అదనపు పన్నులు మోపాలనే పేరుతో పేద, మధ్య తరగతి రైతాంగంపై అదనపు బరాన్ని మోపడం అన్యాయము అక్రమము అవుతుంది.

ఈనాడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగంపై అదనపు పన్నులు వేయాలని ఆలోచిస్తున్నప్పుడు పై సత్యాన్ని దృష్టిలో వుంచుకోవడం లేదు మొత్తం రైతాంగంపై పేద, మధ్యతరగతి రైతాంగంతో సహా, అదనపు పన్నులు వేయాలని చూస్తున్నారు.

రాజ్ కమిటీ సూచనలు

శ్రీ యస్. రాజ్ అధ్యక్షుడుగా కేంద్ర ప్రభుత్వం నియమించిన కమిటీ వ్యవసాయ రంగంలో పన్నులకు సంబంధించి కొన్ని సహేతుకమైన సూచనలు చేసింది. ఈనాటి భూమిపన్నులానే అదాయాన్నిబట్టి వ్యవసాయ కమతాలపై క్రమానుగతమైన పన్ను విధించాలని, వ్యవసాయ పంటలపై పన్ను వేసేటట్లే గేజుల్స్ టాక్సు విధించాలని ఆ కమిటీ సూచించింది. దీనివల్ల ఎక్కువ అదాయాలు వచ్చే వారిపై ఎక్కువ పన్నులు, పేద, మధ్యతరగతి రైతాంగముపై తక్కువ పన్ను పడుతుంది

భూస్వామ్య వర్గాల ప్రభావంలోవున్న రాష్ట్ర ప్రభుత్వాలు యీ సహేతుకమైన సూచనలను అమలుపరచడానికి ఏనో సాకులే తమ వ్యతిరేకతను తెలియజేశాయి. పంజాబ్ ప్రభుత్వం రాజ్ కమిటీ సూచనలు ఆరుసార్లు సాధ్యం కావని, బాటిని తోసివేసి, భూమిశిస్తుపై పరోక్షపన్ని, జాతీయ సంపదపై ప్రత్యేక సుంకాన్ని విధిస్తూ రెండు బిలులు ప్రకటించింది. రాజ్ కమిటీ సూచనలు అమలుజరిపితే పంజాబ్‌లో ప్రభుత్వానికి సాలీనా 6, 7 కోట్ల ఆదాయం వస్తుంది. ప్రస్తుతం విధింపబడ్డ పన్నులద్వారా వస్తుందని అంచనా వేసింది 3 కోట్లు మాత్రమే.

ప్రధాని ప్రసంగ ధోరణి

ఇటీవల బెంగుళూరులో ప్రధాన మంత్రి చేసిన ముఖ్యమైన ఉపన్యాసములో వ్యవసాయ రంగాన్ని గురించి ఈ దిగువ విషయాలు వున్నాయి

1. ఇంతవరకు పన్నులభారాన్ని తప్పించుకొంటున్న గ్రామీణ సంపన్న వర్గాలపై పన్నులు విధించాలి.

2. ఇకముందు ఆహారధాన్యాల వ్యాపార పంటల రంగం విషయంలో ద్రవ్యోల్బణాన్ని అరికట్టాలనే అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం బాటి ధరలను నిర్ణయిస్తుంది.

3. భూమిశిస్తును రద్దుచేసినచోట్ల దానిని పునరుద్ధరించడం, పెద్ద కమతాలపై పన్నును గురించి రాజ్ కమిటీ సూచనలను అమలుజరపాలని ప్రధానమంత్రి సేర్కొనక పోవడం కూడా గమనార్హమే.

పిటిషనువా రేట్లు

రాష్ట్ర ప్రభుత్వం నియమించిన అనంతరామన్ కమిటీ రెండు కార్డ పంటలకు యాభై 44 రూపాయలు పిటి తీరువా రేట్లు ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనలను అమలుజరపడానికి ప్రభుత్వం అన్నదే కొన్ని తర్కాలు తీసుకొన్నది వీటిలో మొదటి తర్కంగా పెడ్డగా సమోదయిన భూములపై విధించే పిటి తీరువా రేట్లను సంబంధించి చిత్తు ప్రతిపాదన జులై 2, 1974 న గెజెట్‌లో ప్రకటించింది.

పై ప్రభుత్వ ప్రకటన ప్రకారం మెట్ట నమోదయిన భూములలో వరి పంట పండే భూములలో యకరానికి పిటి తీరువా 22 50 రూపాయలు వుంటుంది. అంటే రెండుకార్డ వరిపండే భూములపై యకరానికి 45 రూపాయలు పిటితీరువా, ఒక పారు ఆరుతడి పంట పండే భూములపై యకరానికి 15 రూపాయలు. రెండవకారు అరుతడి పైరువేస్తే యకరానికి (1.2) రూపాయలు పిటి తీరువా వసూలు చేస్తారు. దీనిపై రూపాయికి 37 పైసలు సెస్సులు వుంటాయి

అంటే పిటితీరువా రెండురెట్లు పెరుగుతోంది. ప్రస్తుతం రికార్డులలో నల్లపు భూములుగా నమోదయిన భూములపై కూడా భూమి శిస్తుకు తోడు ఇదే పిటితీరువా రేట్లు విధింపబడుతాయి.

ఇటీవలనే స్టాంపు డ్యూటీ పెంచడం జరిగింది.

ఇదిగాక విద్యుత్శక్తి రేట్లు, భూమిశిస్తు రేటుకూడ మరం పెరగవచ్చు

రాజ్ కమిటీ సూచనలను అమలుజరపకుండా పై విధమైన పన్నులు విధించడం వల్ల పేద, మధ్య తరగతి రైతాంగము అదనపు పన్నులభారానికి ఎక్కువగా గురి అవుతుంది ఈ ప్రమాదాన్నా సామాన్య రైతాంగము తీవ్రంగా ప్రతిఘటించవలసి వుంది. పోరాటం మరింత మరో రీతిలోనూ కన్పించడంలేదు.

శ్రీ వై. వి. కృష్ణారావు ఎం. ఎల్. సి.

(అధ్యక్షుడు, ప్రదేశ్ రైతు సంఘం)

రంగంలో పన్నులను గురించి కొన్ని సహేతుకమైన సూచనలు చేసింది, ఈనాటి భూమిపన్నులానే అదాయాన్నిబట్టి వ్యవసాయ కమతాలపై క్రమానుగతమైన పన్ను విధించాలని, వ్యవసాయ పంటలపై పన్ను వేసేటట్లే గేజుల్స్ టాక్సు విధించాలని ఆ కమిటీ సూచించింది. దీనివల్ల ఎక్కువ అదాయాలు వచ్చే వారిపై ఎక్కువ పన్నులు, పేద, మధ్యతరగతి రైతాంగముపై తక్కువ పన్ను పడుతుంది

భూస్వామ్య వర్గాల ప్రభావంలోవున్న రాష్ట్ర ప్రభుత్వాలు యీ సహేతుకమైన సూచనలను అమలుపరచడానికి ఏనో సాకులే తమ వ్యతిరేకతను తెలియజేశాయి. పంజాబ్ ప్రభుత్వం రాజ్ కమిటీ సూచనలు ఆరుసార్లు సాధ్యం కావని, బాటిని తోసివేసి, భూమిశిస్తుపై పరోక్షపన్ని, జాతీయ సంపదపై ప్రత్యేక సుంకాన్ని విధిస్తూ రెండు బిలులు ప్రకటించింది. రాజ్ కమిటీ సూచనలు అమలుజరిపితే పంజాబ్‌లో ప్రభుత్వానికి సాలీనా 6, 7 కోట్ల ఆదాయం వస్తుంది. వస్తుతం విధింపబడ్డ పన్నులద్వారా వస్తుందని అంచనా వేసింది 3 కోట్లు మాత్రమే.

ప్రధాని ప్రసంగ ధోరణి

ఇటీవల బెంగుళూరులో ప్రధాన మంత్రి చేసిన ముఖ్యమైన ఉపన్యాసములో వ్యవసాయ రంగాన్ని గురించి ఈ దిగువ విషయాలు వున్నాయి

1. ఇంతవరకు పన్నులభారాన్ని తప్పించుకొంటున్న గ్రామీణ సంపన్న వర్గాలపై పన్నులు విధించాలి.

2. ఇకముందు ఆహారధాన్యాల వ్యాపార పంటల రంగం విషయంలో ద్రవ్యోల్బణాన్ని అరికట్టాలనే అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం బాటి ధరలను నిర్ణయిస్తుంది.

3. భూమిశిస్తును రద్దుచేసినచోట్ల దానిని పునరుద్ధరించడం, పెద్ద కమతాలపై పన్ను

పిటిషనువా రేట్లు

రాష్ట్ర ప్రభుత్వం నియమించిన అనంతరామన్ కమిటీ రెండు కార్డ పంటలకు యాభై 44 రూపాయలు పిటి తీరువా రేట్లు ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనలను అమలుజరపడానికి ప్రభుత్వం అన్నదే కొన్ని తర్కాలు తీసుకొన్నది వీటిలో మొదటి తర్కంగా మెట్టగా నమోదయిన భూములపై విధించే పిటి తీరువా రేట్లను సంబంధించి చిత్తు ప్రతిపాదన జులై 2, 1974 న గెజెట్‌లో ప్రకటించింది.

పై ప్రభుత్వ ప్రకటన ప్రకారం మెట్టగా నమోదయిన భూములలో వరి పంట పండే భూములలో యకరానికి పిటి తీరువా 22 50 రూపాయలు వుంటుంది. అంటే రెండుకార్డ వరిపండే భూములపై యకరానికి 45 రూపాయలు పిటితీరువా, ఒక పారు ఆరుతడి పంట పండే భూములపై యకరానికి 15 రూపాయలు. రెండవకారు అరుతడి పైరువేస్తే యకరానికి (1.2) రూపాయలు పిటి తీరువా వసూలు చేస్తారు. దీనిపై రూపాయికి 37 పైసలు సెస్సులు వుంటాయి

అంటే పిటితీరువా రెండురెట్లు పెరుగుతోంది. ప్రస్తుతం రికార్డులలో నల్లపు భూములుగా నమోదయిన భూములపై కూడా భూమి శిస్తుకు తోడు ఇదే పిటితీరువా రేట్లు విధింపబడుతాయి.

ఇటీవలనే స్టాంపు డ్యూటీ పెంచడం జరిగింది.

ఇదిగాక విద్యుత్శక్తి రేట్లు, భూమిశిస్తు రేటుకూడ మరం పెరగవచ్చు

రాజ్ కమిటీ సూచనలను అమలుజరపకుండా పై విధమైన పన్నులు విధించడం వల్ల పేద, మధ్య తరగతి రైతాంగము అదనపు పన్నులభారానికి ఎక్కువగా గురి అవుతుంది ఈ ప్రమాదాన్నా సామాన్య రైతాంగము తీవ్రంగా ప్రతిఘటించవలసి వుంది. పోరాటం మరింత మరో రీతిలోనూ కన్పించడంలేదు.

ఖమ్మంజిల్లాలో అనావృష్టి

ప్రజల భయాందోళనలు : సత్వర చర్యలకై

రైతు సంఘం డిమాండు

ఖమ్మం, జులై 28

గత 4, 5 సంవత్సరాలలాగానే యీ సంవత్సరంకూడా ఖమ్మం జిల్లాలో అనావృష్టి పరిస్థితి ఏర్పడినవలెలంగా రైతాంగం యావత్తూ భయభ్రాంతులకు లోనవుతున్నారు. ప్రభుత్వం ముందుగానే తగిన జాగ్రతలు తీసుకొని సత్వరతర్యలు గైకొనవలసిందిగా జిల్లా రైతుసంఘం సబ్ కమిటీ డిమాండ్ చేసింది.

ఖమ్మంజిల్లా రైతుసంఘం సబ్‌కమిటీ యీనెల 21 వ తేదీన ఇచ్చిన "మార్క్సిస్ భవన్"లో శ్రీ బాసిరెడ్డి వెంకటపతి అధ్యక్షతన సమావేశమైంది. జిల్లాలో జరిపిన కార్యకలాపాలపైన, ప్రస్తుతం జిల్లాలో ఏర్పడిన అనావృష్టి పరిస్థితులపైన, ఎరువుల సంపకం విధానంపైన కార్యాచరణ శ్రీ కన్నాటి కృష్ణయ్య వివరించాడు.

జిల్లాలో ఈ సంవత్సరం అడపాదడపా కురిసిన వర్షాలకు రైతులు పునాస పంటలు వేశారు, పైరు క్రమపద్ధతిలో పడ్డందున ఇప్పటికే అనేక ప్రాంతాలలో పత్తిపైనుండి పైరుకు వివరీతమైన పురుగు పడి పైరంతా తుడిచిపెట్టుకొని పోయింది. అంతటితో ఆగక ఈ పురుగు నష్టపైరుకు కూడా వ్యాపించింది. కొద్దిపాటి వర్షం కూడా జిల్లా వ్యాపితంగా ఒకే మాదిరిగా లేకుండా ఖండవృష్టి పరిణంగా కొన్ని ప్రాంతాలలో వేసిన పైరు కూడా ఎండిపోతున్నట్టుగా వార్తలు వస్తున్నవి.

జిల్లాలో ఇంతవరకు ఒక్క చెరువుకు కూడా నీరు వచ్చినట్టుగా కానవచ్చడం లేదు. ముఖ్యమైన పైరా, బేతుపల్లి, పంగా భూపాలం లాంటి ప్రాజెక్టులకుకూడా నీరు రాలేదు. పాలేరు ప్రాజెక్టుకు మాత్రం ఆగస్టు 1 నుండి సాగర్ నీరు వదులుతామంటున్నారు. కొన్నిచోట్ల వేసిన వారు నుప్పు నుండిపోతుండగా, కొన్ని నారుమళ్ళు ఎదిగిపోయి నీరువలగోగ మవుతున్నవి. యీ పరిస్థితినంతా చూచిన రైతాంగం భయాందోళన చెందుతున్నారు.

ఎరువుల సంపకం

గత సంవత్సరం లోపమూ ఇష్టమైన ఎరువుల సంపక విధానంలో రైతాంగం పాటిన వివరీతమైన బ్లాక్ మార్కెట్ లోనరిగే చేయవలసి వచ్చింది తీవ్రమైన ఆందోళన తరువాత ఎరువుల సంపక విధానంలో మార్పులు చేస్తూ ప్రభుత్వము రైతులకు సక్రమంగా సంపిణీ చేస్తామని రైతులందరికీ సక్రమంగా సంపిణీ జరిపేందుకు కాస్త వడ్డి ప్రవేశపెడుతామని అని జూన్ నెలలోనే రైతులకు అందింపబడుతాయని చెప్పింది. కాని ఇంత వరకు రైతులకు కొరకు అందింపబడలేకపోవడం వలన ఎరువుల సంపకంలో అవకతవకలూ జరుగుతున్నవి. దీనికితోడుగా ప్రభుత్వ ప్రణాళిక సంస్థలలో తమ ఇంపు ఎన్నుకొని పూర్తిగా చెప్పించినవారికి మాత్రమే ఎరువులు ఇస్తే బడతాయని వింతనిబంధనలు విధించడం వలన సంపకాలు సరిగా సాగుతున్నవి. ఇంటి వస్తువుల బకాయిలు చెల్లించలేని సామాన్య రైతులకు ఎరువులు దొరకడంలేదు పైగా ఆ గ్రామానికి కేటాయించిన కోటా యూపత్తా ఎలుకలు బిలిగిన భూస్వాములకే చెందుతున్నవి. ఇప్పటికైనా అధికారులు పూనుకొని రైతులకు తక్షణమే కార్డులు సప్లయిచేసి తగిన దామాషా పద్ధతిపై ఎరువులు సప్లయిచేయాలని డిమాండ్ చేశారు.

లిఫ్ట్ ఇరిగేషన్

తరచు జిల్లాలో ఇలాంటి అనావృష్టి పరిస్థితులనుండి కొంతవరకైనా రైతాంగం కోలుకోవాలంటే ఏటిప్రక్కనున్నతూములు, గోదావరిప్రక్కనున్న తూములు పేర్కొంటేందుకు తక్షణమే లిఫ్ట ఇరిగేషన్ పథకాలు కలిగించాలని, ముఖ్యంగా మధిర తాలూకా బ్రాహ్మణపల్లి - వంగవీడు గ్రామాల మధ్య వృథాగా పోతున్న వైరా ఏటికి లిఫ్ట పెట్టించిన యెడల నిమ్మ యకరాలు సాగవుతుంది. అలాగే ఖమ్మంతాలూకా ఆలేరుకు తనగంపాడు తాండవద్ద, మరియు కామాజీగూడెం తాండావద్ద ఓపు ఎర్పాటు చేసిన యెడల అనేక అందాడీ కుటుంబాలకు వారికి లాభం చేకూరుతుంది.

ఇంకా ఖమ్మం తాలూకా మువేరుకు కామందికలవద్ద లిఫ్ట యివ్వాలి.

ఇల్లెందు తాలూకా పెండిలిపుట్టు రైతులు జగన్ ఏటికి లిఫ్ట ఎర్పాటు చేసుకొని అనావృష్టి ఎదిరించుటలో తద్వారా చెరువుకు నీరు నింపుకొని పంటలు పండించుకుంటున్నారు. రైతులు నాలుగు పంటలు పండించుకుంటున్నారు. ఆలాగే ఇల్లెందు తాలూకా ఆలేరుకు తనగంపాడు తాండవద్ద, మరియు కామాజీగూడెం తాండావద్ద ఓపు ఎర్పాటు చేసిన యెడల అనేక అందాడీ కుటుంబాలకు వారికి లాభం చేకూరుతుంది.

ఇంకా ఖమ్మం తాలూకా మువేరుకు కామందికలవద్ద లిఫ్ట యివ్వాలి.

ఇల్లెందు తాలూకా పెండిలిపుట్టు రైతులు జగన్ ఏటికి లిఫ్ట ఎర్పాటు చేసుకొని అనావృష్టి ఎదిరించుటలో తద్వారా చెరువుకు నీరు నింపుకొని పంటలు పండించుకుంటున్నారు. రైతులు నాలుగు పంటలు పండించుకుంటున్నారు. అంతేకాక ఇల్లెందు తాలూకా ఆలేరుకు తనగంపాడు తాండ, మరియు కామాజీగూడెం తాండ ప్రాంతాలలో వేసిన పైరు కూడా ఎండిపోతున్నట్టుగా వార్తలు వస్తున్నవి.

జిల్లాలో ఇంతవరకు ఒక్క చెరువుకు కూడా నీరు వచ్చినట్టుగా కానవచ్చడం లేదు. ముఖ్యమైన పైరా, బేతుపల్లి, పంగా భూపాలం లాంటి ప్రాజెక్టులకుకూడా నీరు రాలేదు. పాలేరు ప్రాజెక్టుకు మాత్రం ఆగస్టు 1 నుండి సాగర్ నీరు వదులుతామంటున్నారు. కొన్నిచోట్ల వేసిన వారు నుప్పు నుండిపోతుండగా, కొన్ని నారుమళ్ళు ఎదిగిపోయి నీరువలగోగ మవుతున్నవి. యీ పరిస్థితినంతా చూచిన రైతాంగం భయాందోళన చెందుతున్నారు.

ఎరువుల సంపకం

గత సంవత్సరం లోపమూ ఇష్టమైన ఎరువుల సంపక విధానంలో రైతాంగం పాటిన వివరీతమైన బ్లాక్ మార్కెట్ లోనరిగే చేయవలసి వచ్చింది తీవ్రమైన ఆందోళన తరువాత ఎరువుల సంపక విధానంలో మార్పులు చేస్తూ ప్రభుత్వము రైతులకు సక్రమంగా సంపిణీ చేస్తామని రైతులందరికీ సక్రమంగా సంపిణీ జరిపేందుకు కాస్త వడ్డి ప్రవేశపెడుతామని అని జూన్ నెలలోనే రైతులకు అందింపబడుతాయని చెప్పింది. కాని ఇంత వరకు రైతులకు కొరకు అందింపబడలేకపోవడం వలన ఎరువుల సంపకంలో అవకతవకలూ జరుగుతున్నవి. దీనికితోడుగా ప్రభుత్వ ప్రణాళిక సంస్థలలో తమ ఇంపు ఎన్నుకొని పూర్తిగా చెప్పించినవారికి మాత్రమే ఎరువులు ఇస్తే బడతాయని వింతనిబంధనలు విధించడం వలన సంపకాలు సరిగా సాగడంలేదు. ఇంకా ఇంటి వస్తువుల బకాయిలు చెల్లించలేని సామాన్య రైతులకు ఎరువులు దొరకడంలేదు పైగా ఆ గ్రామానికి కేటాయించిన కోటా యూపత్తా ఎలుకలు బిలిగిన భూస్వాములకే చెందుతున్నవి.

ఎరువుల - పాస్ బుక్‌లకై డిమాండు

ఏలూరు, జులై 28

ఏలూరు తాలూకాలో రైతులకు ఎరువులు సరఫరా కావడంలేదని, నోరున్నవాళ్ళు, డబ్బు పున్నవాళ్ళే ఎరువులను పొంది గట్టుతున్నారని, పేద రైతు అసాంగా నష్టపడుతున్నారని, పాస్ బుక్కులు లాంటివరకూ రైతులకు అందలేనని తమ ఆందోళనను నిన్నటి సమావేశంలో రైతులు వ్యక్తం చేశారు.

ఈడుగంటి కూర్మారావు రైతుల సమావేశానికి అధ్యక్షతవహించారు. రాష్ట్ర రైతు సంఘ నాయకులు శ్రీ సంకు అప్పారావు, జిల్లా నాయకులు శ్రీఇందుకూరి సుబ్బరాజు, తాలూకా నాయకులు శ్రీయుతులు పి. వి. నారాధి, ఈడుగంటి వెంకట్రామయ్య రైతు సమస్యలపై ప్రసంగించారు.

విద్యుత్శక్తి సక్రమంగా సరఫరా కావడం లేదని, దాదాపుగా వుండని ఈ పరిస్థితిలో రైతులకు మండే మినిమమ్ గ్యారంటీ సొమ్ము వసూలు చేయరాదని, యూనిట్ రేటు 14 పైసలకు తగ్గించి తీర్మానించారు.

గ్రామాల్లో ఎరువుల సరఫరాకై నిర్మాణం చేసిన కమిటీలు తగినంత ప్రజాస్వామిక పద్ధతిలో ఎర్పడలేదనీ, ముగ్గురు రైతు ప్రతినిధులుగా మొత్తం 7 గురు వుండాలని, ఎన్నికపద్ధతే వాంఛనీయమనీ తీర్మానించింది.

వ్యవసాయ పెట్టుబడులు లేక రైతులు బాధపడుతున్నారనీ, ఋణగ్రస్తులవుటవల్ల అధిక వంటలకు తొడ్డలేక పోతున్నారనీ, దాన్ని తగ్గించి అప్పు అయినంత ఏర్పాటు చేయమని ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీయుతులు ఈడుగంటివెంకట్రామయ్య అధ్యక్షులుగా, కిలారు కృష్ణారావు కార్యదర్శిగా ఎన్నికయ్యారు. మరో 13 మంది సభ్యులతో తాలూకా రైతు సంఘ కమిటీ ఏర్పడింది.

మంగళగిరి పట్టణ కమ్యూనిస్టుపారి మహాసభ

మంగళగిరి, జులై 26

